# అల్లరి
ALLARI



## చెప్పుకోండి

- కొప్పు ఉన్నా జుట్టు లేదు.
  కళ్లు ఉన్నా చూడలేదు?
  **- కొబ్బరికాయ**
- పచ్చని పొదలో పిచ్చుక విచ్చుకుంది!
  తెచ్చుకోబోతే గుచ్చుకుంది?
  **- మొగలిపువ్వు**
- వెండిగిన్నెలో దాగిన బంగారం?
  **- కోడిగుడ్డు**

## పెద్దల మాట



మనిషి
జీవితంలో వచ్చే
ప్రతిరోజూ..
క్రితం రోజుకన్నా
కాస్తో కూస్తో ఎక్కువ
విషయాలను నేర్చుకోవాలి.

**- రవీంద్రనాథ్ ఠాగూర్**

# మిఠాయిలు

## బెంగాలీ కథ

... ✍ పత్తిపాక మోహన్

ఒకరోజు గోపాల్‌బార్ తన మామ నీలేశ్‌తోని కల్శి.. పనిమీద పక్కూరు విష్ణుపురానికి పోనీకి తయారై, గంగానది కాడికి వోయిండు. పక్కూరుకు పోవాలంటె.. ఓడల పోవాలె. ఇంకో తొవ్వలేదు. ఈళ్ల కంటె ముందుగాల ఆ పడువల మాలెస్క మంది ఉన్నరు. ఎట్లనో జాగ జేసుకొని, ఈళ్లు గూడ పడువలకు ఎక్కిండ్లు. ఈళ్ల పక్కన గూసున్న ఇద్దరు.. ఆల్లది ఆళ్లు మాట్లాడుకోవట్టిండ్లు. ''బిడ్డా! దినాము మిఠాయిల ధరలు మాలెస్క వెరుగవట్టె. పిలగాండ్ల కోసం ఫెటా మిఠాయిలు ముష్కిల్‌గ కొని తీస్కపోతున్న. ఇవ్వి కొని తెచ్చేటాళ్లకు తల్కాయ పాణం.. తోకలకచ్చింది!'' అంట జెప్పిండు. దానికి ఇంకోగాయినె.. ''అట్లనా! సరేగానీ, ఎంతసేపని మిఠాయిల డబ్బ శేతుల్ల వట్టుకుంటవు? పడువలున్న పందిరిల గొంచెంసేపు వెట్టు. పోంగ గొంచవోదాం!'' అంట అనంగనే.. మొదటాయిన చేతిలున్న డబ్బను పందిరి కింద వెట్టిండు. గీ ముచ్చట్లిన్న గోపాల్‌బార్‌కు ఫేటా మిఠాయిలు అనంగనే.. నోట్ల నీళ్లూరినయి. ఎట్లనన్న ఆటిని ఆంబుక్క వెట్టాలనుకున్నడు. ఎంటనే.. ''మామా! నాకు గుబులు గుబులుగున్నది. సలివెడ్తాంది. ఎట్లనో అయితాంది!' అంట అణుకవట్టిండు. ఈడు మేనమామనేనాయె! అల్లుని ఇకమతు ఎర్కయి.. నొసలు మీద శెయ్యివెట్టి సూశినట్టు జేసి.. ''అయ్యో! పెయ్యి గాలి పోతంది. సలిజరం గావచ్చు. పొయ్యి గా పందిరికింద వండుకో! ఊరచ్చినంక లేపుత!'' అన్నడు. దాంతోని గోపాల్‌బార్ కుంటుకుంట వోయి.. పందిరికింద వండుకొని, ఒక్కటొక్కటే ఆయిన్ని మిఠాయిలు పొతం వెట్టిండు. మామకోసం నాలుగైదు కీసల వెట్టుకున్నడు. ఊరు రాంగనే లేశి కూసున్నడు. ''మామా! నా జరం తక్వయ్యింది!'' అంట నవ్వుకుంట పడువ దిగిండు.



## తేడాలు కనిపెట్టండి

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 8 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.



## టంగ్ ట్విస్టర్స్

Wayne went to wales to watch walruses

## కనుక్కోండి



**కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.**

## పద్యం - భావం

**ఇమ్ముగ జదువని నోరును**
**నమ్మాయని పిలిచి యన్నమడుగని నోరున్**
**తమ్ముల బిలువని నోరును**
**గుమ్మరి మను ద్రవ్వినట్టి గుంటర సుమతీ!**

**భావం:** మనిషి జ్ఞానవంతుడు కావాలంటే బాగా చదువుకోవాలి. కన్నతల్లిని ఆప్యాయంగా 'అమ్మా' అని పిలిచి.. అన్నం పెట్టుమని అడగాలి. తనకంటే చిన్నవారైన సోదరులను ప్రేమతో దగ్గరికి రమ్మని పిలవాలి. ఈ పనులన్నిటినీ నోటితోనే చేయాలి. ఈ మూడు పనులనూ సరిగా చేయని నోరు.. కుమ్మరి కుండలను తయారుచేయడానికి ఉపయోగించే మట్టి కోసం తవ్వగా ఏర్పడిన గొయ్యిలాంటిది.